# నిస్సీ
# జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

ఫిబ్రవరి, మార్చి - 2018 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## నీవు పని కలిగిన వ్యక్తివా?
## పనిలేని వ్యక్తివా?

యేసుప్రభువు పాపములో, శాపములో కొట్టుకొనిపోతున్న మానవాళిని రక్షించడానికి  నరవతారమెత్తి ఈ లోకానికి దిగివచ్చాడు. ఆయన ఈ లోకములో కన్యక గర్భమున జన్మించి మానవున్ని శాపం నుండి పాపము నుండి విడిపించడానికి ఆయన సిలువలో రక్తప్రోక్షణ చేయవలసివచ్చింది. ఈ పాపాన్ని శాపాన్ని అనుభవిస్తున్న మానవుని జీవితములో శాంతిసమాధానము కరువైపోయి, దినదినం మరనభయముచేత బ్రతుకుతున్న మానవుని పాపం పరిహరించి మరణభయం తొలగించి పరలోకానికి  మార్గన్ని సరాళం చేయడానికి యేసుప్రభువు సిలువలో బలికావలసి వచ్చింది.

దేవుని వాక్యములో ఇలా వ్రాయబడివుంది “పాపం వలన వచ్చుజీతము మరణం” ఆపాపం నుండి శాపమునుండి మానవులందరిని, అది ఏదేశపువారైనా, ఏ మతానికి చెందినవారైనా, ఏ జాతికి, కులానికి చెందినవారైనా ప్రపంచములో ఉన్న ఎవరైనా, వారి అందరి కొరకు యేసయ్య రక్తమును చిందించవలసి వచ్చింది. ప్రపంచ ప్రజలు ఆయనను దేవుడు అని నమ్మినా, నమ్మకపోయినా ఆయనే నిజమైన దేవుడు. ఆ దేవాతి దేవుడే సశ్శరీరుడుగా మననిమిత్తం రక్తమును కార్చడానికి ఈ లోకానికి దిగివచ్చాడు.

రక్తప్రోక్షణద్వార మనిషియొక్క పాపం పరిహరించబడుతుంది అని మత

గ్రంథాలు చెప్తున్నాయి. అయినా గొర్రెలయొక్క రక్తం, మేకల, పశువుల యొక్క రక్తము మానవుని పాపమును కడగలేదు. ఆదికాలమునుండి మానవులు పక్షులను జంతువులను, గొర్రెమేకల యొక్క రక్తాన్ని పాపపరిహారార్ధబలిగా అర్పించడం అనేది మనం చూస్తున్నాము. గమనించండి! ఆదిలో ఆదామును దేవుడు శపించినప్పుడు మానవునితోపాటు ఈ సృష్టినికూడా శపించాడు. ఈ భూమిమీద ఉన్న సకల ప్రాణులు కూడా శపించబడ్డాయి. ఒక శాపగ్రస్తమైన జంతువు శాపములోఉన్న మానవున్ని శుద్ధునిగా చేయలేదు. అందుకే పాపం లేని రక్తం కావలసి వచ్చినది. పాపములేని రక్తం ఎవరిది? ఈ భూమిమీద ఉన్న అందరూ పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోతున్నారు. శాపగ్రస్తమైన పశువు రక్తం మానవుని యొక్క దోషముల, అపరాధముల నుండి విడిపించలేక పోయింది. అసలు నిజానికి శాపం ఎలా వచ్చిందంటే! దేవుడు చెప్పిన మాటను మానవుడు వినక, ఆజ్ఞలు అతిక్రమించి. ఇష్టం వచ్చినట్లు తిరిగి. వరుస వాయువు తప్పి అక్రమంగా జీవించడము వలన మానవుని జీవితము శాపగ్రస్తమైనది, ఈ శాపము భూమిమీదకు ప్రవేశించింది.

ఈ శాపగ్రస్తమైన అనుభవాలనుండి భాధలనుండి కష్టాలనుండి, రోగాల నుండి, అసమాధానమునుండి, కన్నీళ్లనుండి నిన్ను నన్ను విడిపించాలని, ఆయన నరవతారమెత్తి ఒక మానవునిగా ఈ లోకములో జన్మించాడు. రక్తమాంసాలు కలిగిన తన బిడ్డల నిమిత్తము ఆయనకూడ రక్తమాంసములు కలిగినవాడై లోకానికి దిగివచ్చాడు. ఇక్కడ గమనించండి ఆయన మహిమ కలిగిన దేవుడు ఆయనకు రక్తమాంసములు లేవు కాని, నీవు నేను రక్తమాంసములు కలిగివున్నాము గనుక నీకోసం నాకోసం ఆయన రక్తాన్ని మాంసాన్ని ధరించుకొని పరమును విడిచి దిగివచ్చాడు. నిన్ను నన్ను రక్షించడానికి రక్తమాంసాలతో జన్మించాల్సి వచ్చింది. ఈలోకానికి దిగివచ్చి పరిశుద్ధజీవితం చేసి కామక్రోదమదమత్సరాలు లేనివాడై ఆయన సిలువలో రక్తప్రోక్షణ చేసి, ఆ రక్తము ద్వార సర్వలోకము యొక్క పాపమంతటిని కడిగివేసాడు. ఈరోజు నీవు యేసయ్య దగ్గరకువచ్చి ప్రభువా! నాపాపములు క్షమించు అని అంటే నీ పాపములను ఆయన రక్తములో కడిగివేస్తాడు. ఆయన రక్తము ద్వార శాపం నుండి విడిపిస్తాడు. ఈరోజు నీ పాపములు కడుగబడ్డాయా? నీ జన్మపాపం కడగబడిందా? యేసుప్రభురక్తములో నీ పాపములకు క్షమాపణ దొరికిందా?

పాపపరిహారం నీ జీవితములో జరిగి నిజమైన క్రైస్తవునిగా నీవు మారావా? ఒకసారి ఆలోచించు! తెల్లని వస్త్రాలు ధరించినంతమాత్రనా క్రైస్తవునివి కాదు, బైబిల్ చేతిలోవున్నంతమాత్రాన నీవు విశ్వాసివి కావు. ఎవరైతే యేసురక్తములో తమ పాపాలను కడుగుకుంటారో వారే నిజమైన క్రైస్తవులు వారే నిజమైన విశ్వాసులు. ఒకవేళ నీ పాపములను గూర్చిన ఖచ్చితమైన తీర్మాణం లేకపోతే ఈ రోజైనా నీవు ప్రభుయొక్క పాదాలచెంతపడి నీ జన్మ కర్మ పాపముల విషయమై పశ్చాత్తాపపడి నీ జీవితాన్ని సరిచేసుకో.

ప్రియమైన దైవజనాంగమా! యేసుప్రభువును కొరడాలతో కొట్టారు, వీపంతా దున్నబడింది, సొగసైనను సురూపమైనను లేనివానిగా, భూజముపై సిలువను మోపి, యెరూషలేముయొక్క నడి వీధులలోగుండా కల్వరి కొండదగ్గరకు సిలువను మోయిస్తూ తీసుకువెళ్ళారు. నేను గడచిన దినాలలో యెరూషలేము ప్రాంతానికి వెళ్ళినప్పుడు కల్వరి కొండను చూసాను. చాలా ఎత్తైన కొండ. ఆ కొండను ఎక్కడం సాధారణమైన విషయము కాదు. యేసుప్రభు సిలువను మోస్తూ ఆ కొండను ఎలా ఎక్కగలిగాడు? ఎంత ప్రయాసతో ఎక్కాడనేది ఊహకు అందని విషయం. నిజముగా యేసుప్రభువు మనకొరకు పడిన బాధ, శ్రమ ఊహించలేము, వర్ణించలేము. ఆయనను తీసుకువెళ్ళి ఆయన చేతులకు మేకులు, పాదాలకు మేకులు కొట్టి సిలువలో వ్రేళాడదీసారు. అయినా ఎవరిని ఏమి అనడంలేదు. ఆయన ధూషింపబడియు ధూషింపనులేదు. అవమానపరుస్తున్నారు, తృణీకరిస్తున్నారు, ఉమ్మివేస్తున్నారు, గాయపరుస్తున్నారు. ఒకవ్యక్తి అంటున్నాడు నీవు దేవుని కుమారుడవైతే దిగిరా! ఇలా రకరకాలుగా ఎన్ని మాటలు అన్నా, ఆయన మాత్రం వధకుతేబడిన గొఱ్ఱెపిల్లవలె మౌనముగా ఉన్నాడు. అయితే చివరిక్షణాలలో యేసయ్య 7 మాటలు సిలువలో పలికాడు. తాను పలికిన ప్రతి మాట శ్రేష్టమైన మాటలే! కాని ఒక మాటను మనము ధ్యానించుదాము.

**"యేసు ఆ చిరక పుచ్చుకొని - సమాప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను (యోహాను 19:30)."**

యేసుప్రభువు ఇక్కడ సిలువలో మాట్లాడుతున్న మాట "సమాప్తమైనది". ఈ మాటయొక్క అర్థము ఏమిటి? భావమేమిటి? మీకు ఒక సంగతి తెలుసా?

యేసుప్రభువు భూమిమీదికి ఒక పనిమీద పంపబడ్డాడు. ఒక చెట్టు పెరగడానికి సమయం ఉంది. చెట్టుకు పూతరావడానికి ఒక సమయం వుంది, చెట్టుమీద ఉన్నకాయ పండుగా మారడానికి సమయం ఉంది. వీటన్నిటికి సమయం వుంది కదా! అలానే యేసుప్రభు ఈలోకానికి రావలసిన సమయం వచ్చింది. మానవుడు చేసిన పాపాలనుండి విడిపించడానికి దేవుడు అనేకులను ప్రవక్తలను, పరిశుద్ధులను పంపుతూ వచ్చాడు. ఆ ప్రవక్తలయొక్క ప్రవచనాలు, ప్రవక్తలు చెప్తున్న మాటలు ప్రజలు వినకపోగా ఇక ఎవరిని పంపినా లాభం లేదు అని తండ్రియైన దేవుడు తగిన సమయములో తనకుమారున్ని ఈ లోకానికి పంపించాడు.

యేసుప్రభువు జీవిస్తున్న దినాలలో ఒక ఉపమానాన్ని చెప్పాడు. ఒక యజమానుడు ద్రాక్షతోటవేసాడు. ఆ ద్రాక్షతోటయొక్క లాభాన్ని లెక్కలను అడగడానికి ఆయన తన దగ్గరవున్న పనివారిని ద్రాక్షతోట కాసే వారిదగ్గరకు పంపాడు. పనివారు వెళ్లి అడిగితే వారిని ద్రాక్షతోట కాస్తున్నవారు బాగాకొట్టారు. ఇంకొక పనివాన్ని పంపితే వాన్ని బాగాకొట్టారు, ఇలా ఎంతమంది పనివారిని పంపినా ద్రాక్షతోట కాస్తున్నవారు కొడుతూనే వచ్చారు. పనివారిని పంపిస్తే వీరు కొడుతున్నారు, చంపుతున్నారని చెప్పి ఇప్పుడు నా కుమారున్ని పంపిస్తానని కుమారున్ని పంపగా ద్రాక్షతోట కాస్తున్నవారు యజమానుని కుమారున్ని చంపితే ఆ ఆస్తి అంతా మనదే అవుతుందని ఒక పథకం వేసుకున్నారు. వారసుడు రానే వచ్చాడు, రాగానే వారసున్ని కూడా చంపివేసారు. అదేరీతిగా ప్రవక్తలను పంపించాడు, సేవకులను పంపించాడు, ప్రవక్తలను కొట్టారు చివరగా ఎవరిని పంపినా లాభం లేదు నా కుమారున్నే పంపిస్తానని యేసయ్యను పంపాడు. కుమారుడైన యేసు $33/^{1/2}$ సంవత్సరాలు ఈ లోకములో జీవించాడు. ఆయన తనకప్పగించిన పనిని నేరవేర్చడానికి ఈ భూమిమీదికి వచ్చాడు.

ఏపని మీద వచ్చాడు? అద్భుతాలు చేయడానికా? రొట్టెలు పంచడానికా? చనిపోయిన వారిని లేపడానికా? ఆయన వచ్చిన ప్రాముఖ్యమైన పనిలో అవి ఒక భాగం అంతే కాని అది ఆయన పని అదికాదు. ఆయన పని ఏమిటో తెలుసా? రక్తప్రోక్షణ చేయడం ఆయన పని. ప్రజలకోసం మరణించి తిరిగిలేవడం ఆయన పని. పరిసయ్యులు సద్దూకయ్యుల ద్వారా యేసుప్రభువు సిలువకు

అప్పగించబడ్డాడు. ఇప్పుడు సిలువలో మాట్లాడుతూ సమాప్తమైనదని అంటున్నాడు. తానువచ్చిన పని ముగించాడు. ఆయన ప్రజలకోసం కొరడా దెబ్బలు తిని, ముళ్లకిరీటం ధరించి, ప్రక్కలో బల్లెపుపోటుతో, కాళ్లలో చేతులలో మేకులు ధరించి, తన రక్తమంతా ధారపోసి నేను వచ్చిన పనిని ముగించాను అని తన ఆత్మను తండ్రి చేతికి అప్పగించుచున్నాడు.

ఆయన తన పని ముగించి పునరుత్థానుడై తిరిగి లేచి తండ్రికుడిపార్శ్వమున కుర్చున్నాడు. ఇప్పుడు ఆయన అంటున్నాడు నాకు అప్పగించిన పనిని నేను ముగించినట్లుగా మీరు ముగించారా? నేనంటాను ముగించడానికి దేవుడు నీకు ఏదైనా పని అప్పగించాడా? నీవు ఏదైనా పనిమీద ఈలోకములో జన్మించావా? నీవు ఎందుకు జన్మించావు? ఏ పనికొరకు జన్మించావు? పనిలేకుండానే జన్మించావా? నీవు పని కలిగిన వ్యక్తివా? నీవు పని లేని వ్యక్తివా?

దేవుడు మొదట ఆదామును అవ్వలను చేసినప్పుడు నేను నీకు ఒక పని అప్పగిస్తున్నాను, ఈ ఏదేను తోటను సేద్యపరచు, కావలికాయు అని పనిని అప్పగించాడు. ఇది నీ బాధ్యత, నీ కర్తవ్యం అని పనిని అప్పగించి వెళ్లిపోయాడు. దేవుడు పని చెప్పాడు ఈతోటను సంరక్షించండి అని చెప్పినపని చేయకుండా హాయిగా నిద్రపోతున్నాడు ఆదాము, హవ్వ తోటలో తిరుగుతూవున్నది, తర్వాత ఇద్దరు పాపములో పడ్డారు, పాపం ద్వారా మరణం వచ్చింది. ఆరోజునుండి ప్రజలు పాపంలో జన్మిస్తూ పాపంలోనే జీవిస్తూన్నారు. తరువాత యేసుప్రభువు వచ్చాడు. సిలువలో రక్తం కార్చాడు.

యేసయ్యను నమ్ముకొని ఆయన బిడ్డలముగా మారిన మనకు దేవుడు పని అప్పగించాడు. ఏమిటి ఆపని? నీవు చేస్తున్న ఉద్యోగం దేవుడు నీకిచ్చిన పనా? లేకపోతే నీవు చేస్తున్న వ్యాపారం దేవుడు నీకు ఇచ్చిన పనా? కొందరు అంటారు దేవుడు నాకు పని ఇచ్చాడు ఉద్యోగం ఇచ్చాడని అంటారు. అది పరలోకమునకు నిన్ను చేర్చేపనికాదు. నీవు బ్రతకడానికి దేవుడు నీకు ఇచ్చిన ఉద్యోగం, వ్యాపారం, వస్తువులు అంతమాత్రమే. దేవుడు నీకు అప్పగించిన పని అది కాదు. దేవుడు నీకు ఏమి అప్పగించాడో ధ్యానించుదాము. పాపంలో శాపంలో కొట్టుకుపోతున్న మనం యేసుప్రభువు దగ్గరకు వచ్చామా? యేసు ప్రభు రక్తముచేత

కడిగిపరిశుద్దపరిచాడు. మన శాపం తొలగించి మనలను నిజ విశ్వాసులుగా మార్చాడు రక్షణ భాగ్యాన్ని దేవుడు నీకు ఇచ్చాడు గదా! ఆ రక్షణను పొందిన నీకు ఒక పని అప్పగించాడు. అందుకే పౌలు పిలిప్పి పత్రికలో ఇలా వ్రాస్తున్నాడు.

## 1. సత్క్రియలు కొనసాగించడం నీ పని

**"మొదటి దినము నుండి ఇదివరకు సువార్త విషయములో మీరు నాతో పాలివారై యుండుట చూచి, మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వచ్చువరకు దానిని కొనసాగించునని రూఢీగా నమ్ముచున్నాను (పిలిప్పి 1:3)".**

నీవు రక్షింపబడ్డావు, నీలో సత్క్రియలు ప్రారంభమైనాయి. అంతకుముందు పాపపుపనులు, శాపగ్రస్తమైన పనులు చేసావు. ఇప్పుడు నీకు రక్షణ ఇచ్చి సత్ క్రియలు నీజీవితములో దేవుడు ప్రారంభించాడు. ఆత్మీయజీవితం ప్రారంభమైంది. ఆత్మీయకంగా ముందుకు సాగిపోతున్నావు. మంచి పనులు చేస్తూ, పరిశుద్ధంగా బ్రతుకుతూ, ఉపవాసాలు, ప్రార్థనలు చేస్తూ, యథార్థముగా జీవిస్తూ సాగిపోతున్నావు. ఎక్కడికి వెళ్తున్నాము? ఒక దినము వుంది ఆ దినము యేసు క్రీస్తు దినము. అది రాకడ దినము. ఆయన రాకడవరకు ఆత్మీయకంగా జీవిస్తూ, దేవుడు మనకిచ్చిన రక్షణ పరిశుద్ధత కాపాడుకుంటూ ఈ లోకమాలిన్యం ఏది అంటకుండా ఆయన రాకడ దినము వరకు ఈ పనిలో ముందుకు సాగాలి. దేవుడు మనకిచ్చిన పని రక్షణ పరిశుద్ధత కాపాడుకుంటూ ప్రభువద్దకువెళ్లి మనంకూడ సమాప్తమైనదని చెప్పాలి.

యేసుప్రభువు ఆయన పని ముగించి సిలువలో సమాప్తమైనదని అన్నాడు. ఇప్పుడు విశ్వాసులమైన మనం ప్రభురాకడలో ఎత్తబడి సమాప్తమైనదని చెప్పాలి. నేను నా ఆత్మీయజీవితాన్ని ముగించాను, పరిశుద్ధమైన జీవితాన్ని ముగించాను, రక్షణ కాపాడుకున్నాను, విశ్వాసం కాపాడుకున్నాను, నమ్మకత్వం కాపాడుకున్నాను, యథార్థత కాపాడుకున్నాను, ఆత్మను కాపాడుకున్నాను, నా ప్రభువైన యేసుదగ్గరికి చేరాను నేను నా ఆత్మీయ జీవితాన్ని ముగించాను సమాప్తమైనదని నీవు నేను చెప్పగలగాలి. ఇంకా ప్రభు దగ్గరకు చేరలేదు గనుక సమాప్తమైనదని మనము చెప్పలేము. నీవు ప్రభు ద్గగరకు చేరేంతవరకు నీలో ప్రారంభమైన సత్క్రియలు కొనసాగించే పనిమీదనే వున్నావు. ఈ

రక్షణ, పరిశుద్ధత కాపాడుకుంటూ ప్రభుదగ్గరికి చేరాలి.

**"మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసమును కాపాడుకొంటిని (2 తిమోతి 4:7)"**

ఈ మాటను ఎవరు చెప్పారో తెలుసా? అపో॥పౌలు చెప్పాడు. ఈరోజు నీవు పోరాటములో వున్నావు, నీ పరుగును ఆత్మీయకంగా కొనసాగిస్తూ ముందుకు సాగాలి. దేవుడు నీకు అప్పగించిన ఈ పనిని చివరివరకు కొనసాగిస్తూ నీవు కాపాడుకోవాలి.

## 2. ప్రభుకోసం జీవించడం ఆయన కొరకే మరణించడం నీ పని

**"జీవించువారికమీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచిన యేసయ్యకొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము. (1కొరింథి 5 :15)"**

ప్రభుకోసం జీవించడమే నీ పని. ఈ పని నీవు చేస్తున్నావా? ఈ లోకములో నీవు ఎవరికోసం బ్రతుకుతున్నావు? నీ కోసం బ్రతకకూడదు ఇతరుల కొరకు బ్రతకకూడదు. మనకోసం ప్రాణమిచ్చిన ప్రభుకోసం జీవించాలి. ప్రభుదగ్గరికి వెళ్లిన తర్వాత ప్రభు అంటాడు కుమారుడా, కుమార్తె ఎవరికోసం బ్రతికావు? అని ప్రభువు నిన్ను అడిగినప్పుడు నీ సమాధానమేమిటి? నీవు మంచిమనస్సాక్షితో ప్రభువా! నేను నీ కోసం బ్రతికాను అని చెప్పగలవా? చెప్పలేని స్థితిలో నీవు వున్నావంటే దేవుడు నీకు అప్పగించిన పని కొనసాగించడంలేదని అర్థం. నీవు ప్రభుకోసం బ్రతికి, ప్రభువు నీకు అప్పగించిన ఆ పనిని జయకరముగా ముగించాలి. ఆ పనిలో నీకోసం నీవు బ్రతికితే ఓడిపోయినట్లే! చాలామంది తీర్మానాలు చేసుకుంటారు కాని వాటి ప్రకారముగా నిలబడలేరు. కొద్దిదూరం కొనసాగిస్తారు కాని మళ్లీ పడిపోతారు. కార్యారంభముకంటే కార్యాంతమే మేలు. ప్రభువు మనకు అప్పగించిన పనిని అంతము వరకు కొనసాగించాలి.

**"ఏలయనగా, యేసుక్రీస్తుయొక్క జీవముకూడ మా మర్త్య శరీరమునందు ప్రత్యక్షపరచబడినట్లు సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింపబడుచున్నాము. (కొరింథి 4 :11)"**

పైమాటకు అర్థమేమిటంటే ప్రభుకోసం మరణించాలి. మనం ప్రభుకొరకు జీవించాలి, ప్రభుకొరకు ప్రాణం పెట్టాలి. ఈ లోకములో పాపసంబంధమైన వాటికొరకు బ్రతుకుటకంటే మోక్షరాజ్యాన్ని అనుగ్రహించే ఆ దైవికమార్గాల్లో నడుస్తే నీ జీవితం ఆశీర్వదింపబడుతుంది. తర్వాత యుగయుగాలు ప్రభురాజ్యములో నీవు జీవిస్తావు. ఇశ్రాయేలు ప్రజలను మొట్టమొదటగా పరిపాలించినది సౌలు. సౌలు రాజు బాగానే పరిపాలన చేస్తున్నాడు కాని కొంతకాలమైన తర్వాత దేవుని వాక్యానికి వ్యతిరేఖముగా నడవడం ప్రారంభించి ముగింపు వరకు దేవునికి ఇష్టంలేనివాడుగానే బ్రతికాడు. చివరగా తనకత్తిమీద తానేపడి చనిపోయాడు. గమనించండి సౌలు యొక్క ముగింపు దీవెనకరముగా లేదు. ఈ లోకములో జీవిస్తున్నావు, ఏవిధముగా నీ యాత్రను కొనసాగిస్తున్నావు? పరిశుద్ధంగా బ్రతుకుతున్నావా? పాపానికి దూరముగా జీవిస్తున్నావా? ఒకసారి ఆలోచించు! ప్రభువు మనకిచ్చిన రక్షణను కాపాడుకొనుచూ పరిశుద్ధతను కాపాడుకుంటూ ప్రభుకోసమే సాగిపోవాలి. ప్రభుకోసమే జీవించుదాం, ప్రభుకోసమే మరణించుదాం.

## 3.యుద్ధాలు చేయడం నీ పని

**"అప్పుడు యెహోవా కత్తిచేతను ఈటెచేతను రక్షించువాడు కాడని యీ దండు వారందరు తెలిసికొందురు. యుద్ధము యెహోవాదే, ఆయన మిమ్మును మా చేతికి అప్పగించునని చెప్పెను.(1సమూయేలు 17 :47)"**

దావీదు మరియు గొల్యాతు యుద్ధరంగములో ఉన్న సమయం అది. గొల్యాతును చూసి దేవుని ప్రజలంతా భయపడుతున్నారు. చాలా ఎత్తుగావున్నాడు యుద్ధశూరుడు, బలవంతుడైన గొల్యాతు మరియు బాలుడైన దావీదు గొల్యాతు మీదికి యుద్ధానికి బయలుదేరాడు.  బాబు నీవు చిన్నగా వున్నావు, నా మీదికి వచ్చావేమిటి? అని తన దేవతలపేరట శపిస్తున్నాడు. అప్పుడు దావీదు కత్తితో కాని, ఈటెతో కాని యుద్ధములో జయం రాదు కాని జీవముగల దేవుడు ఏవిల్లు లేకపోయినా ఏకత్తిలేకపోయినా యుద్దములో జయం ఇవ్వగల సమర్దుడు. గొల్యాతు కాస్కో అని దావీదు యుద్దానికి వెళ్తున్నాడు. దావీదుకు చిన్ననాటినుండి ఒడిసెల త్రిప్పడం అలవాటు. దానిని తీసి దానిలో రాయిపెట్టి దేవునిపేరున విసిరాడు

గొల్యాతును చంపాడు. ఈరోజు నీవు ప్రభుకోసం యుద్ధంచేయడం నీపని. యుద్ధం చేయడమంటే అన్ని పరిస్థితులలో నీవు నిలబడాలి. నీవు ప్రభువును నమ్మిన తరువాత ఈ ఆత్మీయ పోరాటములో ఎన్నో కష్టాలు, నిందలు అవమానాలు, భరించలేని రకరకాలైన సమస్యలు నీకు వస్తాయి. వాటన్నిటిమధ్యలో నీవు ప్రభుకోసం నిలబడాలి. దుష్టున్ని ఎదురించాలి. అప్పుడువాడు మీ యొద్ద నుండి తొలగిపోతాడు.

## 4. ప్రభువు కొరకు శ్రమపడడం నీ పని

**"అందుకు ప్రభువు - నీవు వెళ్ళుము, అన్యజనులయెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నానామమును భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమైయున్నాడు (అపో॥కా 9:15)"**

అపో పౌలును దేవుడు ఏర్పాటుచేసుకున్నాడు. ఏర్పాటు చేసుకున్న పౌలు గురించి దేవుడు చెప్తున్న మాట అన్యజనుల యెదుట నా నామము నిమిత్తము శ్రమను అనుభవించుటకు నేను ఏర్పరచుకొనియున్న సాధనమైయున్నాడు.

ప్రియమైన దైవజనాంగమా! ప్రభుకోసం శ్రమపడాలి అనే మనస్సు దేవుడు నీకు అప్పగించిన పని. శ్రమలు నీకు వచ్చినప్పుడు కృంగిపోక పరుగును ముందుకు సాగించు! అంతే కాని బాధలు శ్రమలు వచ్చాయని మధ్యలోనే నీ యాత్రనుండి వైదొలగకు. ఎన్ని బాధలు వచ్చిన కష్టాలు వచ్చినా యేసయ్యను చూస్తు శ్రమపడు! అది నీ బాధ్యత, నీ భాగ్యం, అది నీకు అప్పగింపబడిన పని. బంగారం అది స్వచ్ఛమైనదా కల్తీదా తెలియాలంటే దానిని అగ్నిలో పుటమువేయాలి. అలాగే నీవు నిజమైన దేవుని బిడ్డవు, నిజమైన దేవుని కుమార్తెవని తెలియాలంటే నిన్నుకూడా ఇబ్బంది కొలిమిలో పుటము వేస్తాడు. శ్రమల కొలిమిలో దేవుడు నిన్ను పరీక్షిస్తాడు. అప్పుడు నీవు నమ్మకంగావుంటే నీకు ఉన్నతమైన బహుమానాన్ని దేవుడు ఇస్తాడు.

దేవుడు మనకు అప్పగించిన పనిని చివరి శ్వాస వరకు కొనసాగించి, సమాప్తమైనదనిచెప్పాలి. యేసయ్య ఏవిధంగా జీవించి ముగించాడో అదే మార్గములో నీవుకూడా జీవించి నీకు అప్పగింపబడిన పనిని నీవు ముగించి సమాప్తమైనదని పలుకాలి. అలాంటి కృప దేవుడు మనకు దయచేయునుగాకా!

# సేవకుల సదస్సు

ప్రతి నెల మూడవ సోమవారము

నిస్సీ ప్రార్ధనా మందిరము (నిర్మల్) లో జరుగుతుంది

**దైవ సేవకులకు సేవకురాండ్రకు మా ప్రేమపూర్వక ఆహ్వానము**

సమయం : ఉదయం 10 గం॥నుండి మధ్యాహ్నం 2 గం॥ల వరకు

# పర్ణశాల పండుగలు

**2018 మే 10, 11, 12, 13**

సమయం : ప్రతిరోజు ఉ॥ 9 గం॥ నుండి 1 గం॥ వరకు
సా॥ 6 గం॥నుండి 9 గం॥ వరకు

స్థలము: **నిర్మల్**

ముఖ్య ప్రసంగీకులు

**పరిశుద్ధాత్మ దేవుడు**

అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానము

**ప్రార్థన అంశములు**

- సభల ద్వారా దేవుని మహిమపరచబడునట్లు,
- అనుకూలమైన వాతావరణం కొరకు,
- సభల ఏర్పాట్ల కొరకు,
- కరెంట్ సౌండ్ సిస్టం కొరకు,
- విస్తారమైన ప్రజలు పాల్గొనునట్లు,
- స్వస్థత మరియు రక్షణకొరకు,
- ప్రాంతాల ఉజ్జీవము కొరకు,
- దైవజనుల ఆరోగ్యం, అభిషేకం, ప్రయాణం కొరకు,
- ఆర్థిక అవసరతలు తీర్చబడునట్లు

**నిస్సీ**

3వ బ్యాచ్

# బైబిల్ సెమినార్

**2018 జూలై 1వ తేదీ నుండి 31 వ తేది వరకు**

స్థలము : నిస్సీ ప్రార్థన మందిరము **నిర్మల్**

భోదించువారు: **పరిశుద్ధాత్మ దేవుడు**

వివరములకు మరియు అప్లికేషన్ ఫారములకు సంప్రదించవలసిన మా చిరునామా

**నిస్సీ మినిస్ట్రీస్, నిర్మల్**

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను,**
**చెక్కులను, డిడిలను**
**ఈ అడ్రస్సుకు పంపగలరు**

M.Jayaraju
SBI-Bank Branch: Nirmal
A/c No: 31665876753 IFSC Code: SBIN0006405

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట
4. NEW ఆశీర్వదించబడిన గృహము

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. షిత్తీము లోయ 1
16. షిత్తీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమైయున్నారు

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీనమనస్సుతో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2017-19
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485
Website: www.nissiministries.co.in
Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Printed at: Nissi Printing Press, Shastrinagar, Nirmal**